ప్రజాశక్తి

శుక్రవారం 1 మార్చి, 2024

5

శ్రీకాకుళం



సోమవారం చేనేత దుస్తులు ధరించాలి

శ్రీకాకుళం అర్బన్ : చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచడంలో భాగంగా జిల్లాలో ఉత్పత్తి చేస్తున్న చేనేత దుస్తులను ఉద్యోగులు ప్రతి సోమవారమూ ధరించాలని కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఒక ప్రకటనలో సూచించారు. చేనేత భారతదేశ సాంప్రదాయ కళ, సంస్కృతిని ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక జిల్లా.. ఒక ఉత్పత్తి కింద పొందూరు కాటన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లా చేనేత ఉత్పత్తులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. కొత్త ఉత్పత్తులు, కొత్త డిజైన్లు, వాల్యూ యాడెడ్ ప్రొడక్టులు, అవసరాలకు తగినట్లుగా రెడీమేడ్ వస్త్రాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆప్కో ఆధ్వర్యాన చేనేత వస్త్రాలపై 30 శాతం రాయితీపై అమ్మకాలు సాగుతున్నాయని అన్నారు. జిల్లాలోని అధికారులు మొదలు సబార్డినేట్ల వరకు జిల్లాలో ఉత్పత్తవుతున్న చేనేత దుస్తులను ధరించాలన్నారు.



విజయీభవ

జిల్లాలో ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 20 వరకు జరిగే ఈ పరీక్షలకు మొత్తం కేంద్రాల్లో నిర్వహించనున్నారు. రోజూ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షల్లో చూసిరాతలు, మాల్ ప్రాక్టీస్‌ను అరికట్టేందుకు హైపవర్ కమిటీ ఏర్పాటు చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పర్యవేక్షించేందుకు 1480 సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- 83 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ
- హాజరు కానున్న 45,702 మంది విద్యార్థులు
- 1480 సిసి కెమెరాలతో పర్యవేక్షణ
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 83 కేంద్రాలను కేటాయించారు. ఇందులో 39 ప్రభుత్వ కళాశాలలు, 39 ప్రయివేటు కళాశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం నగరంలో అత్యధికంగా 16 కేంద్రాలు ఉన్నాయి. పలాసలో ఏడు, నరసన్నపేటలో ఆరు, టెక్కలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల్లో నాలుగేసి చొప్పున, మిగిలిన మండలాల్లో రెండు నుంచి మూడు కేంద్రాల వరకు కేటాయించారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 45,702 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇందులో జనరల్ విద్యార్థులు 43,071 మంది, ఒకేషనల్ విద్యార్థులు 2,631 మంది ఉన్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 19,937 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 25,765 మంది హాజరు కానున్నారు. పరీక్షల నిర్వహణకు 1650 మంది వరకు ఇన్విజిలేటర్లను వినియోగిస్తున్నారు. 83 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, మరో 83 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, 33 మంది కస్టోడియన్లను నియమించారు. నాలుగు సిటింగ్ స్క్వాడ్‌లు, పది ఫ్లయింగ్ స్క్వాడ్‌లను వినియోగిస్తున్నారు.

హైపవర్ కమిటీ ఏర్పాటు

పరీక్షల నిర్వహణకు కలెక్టర్ అధ్యక్షతన ఒక హైపవర్ కమిటీ ఏర్పాటయింది. ఇంటర్మీడియట్ ప్రాంతీయ అధికారి (ఆర్ఐఒ) ప్రగడ దుర్గారావు కన్వీనర్‌గా ఆమదాలవలస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్‌కుమార్, రణస్థలం కళాశాల ప్రిన్సిపాల్ జి.సింహాచలం, కొయ్యాం ప్రిన్సిపాల్ కె.తవిటినాయుడు పరీక్షల కమిటీ సభ్యులుగా వ్యవహరించనున్నారు. జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి (డివిఇఒ) కె.ప్రభాకరరావు ప్రత్యేక అధికారిగా పరీక్షలను పర్యవేక్షించనున్నారు.

పరీక్షలపై ప్రత్యేక నిఘా

పరీక్షల నిర్వహణ తీరుపై ప్రత్యేక నిఘా పెట్టారు. పరీక్ష కేంద్రాల్లో 1480 సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిని ఇంటర్ బోర్డు, ఆర్ఐఒ కార్యాలయానికి అనుసంధానం చేశారు.

రెండు సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు

జిల్లాలో రెండుచోట్ల సమస్యాత్మక కేంద్రాలను అధికారులు గుర్తించారు. ఆమదాలవలస మండలం తొగరాం, లావేరు జూనియర్ కళాశాలలను గుర్తించడంతో పటిష్ట ఏర్పాట్లు చేశారు.

జిరాక్స్ కేంద్రాల మూసివేత

పరీక్షల నేపథ్యంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పరీక్ష వేళల్లో జిరాక్స్ కేంద్రాలను మూసేయాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక చికిత్స కోసం కేంద్రాల వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నారు

సెల్‌ఫోన్లకు అనుమతి లేదు

పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లను అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాగితాలను పరీక్ష హాలులోకి తీసుకురావొద్దని సూచించారు. ఇన్విజిలేటర్లకు, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు సెల్‌ఫోన్లకు అనుమతి లేదు. ఉన్నతాధికారులకు సాధారణ ఫోన్లకు అనుమతులు ఇచ్చారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఏదైనా సమాచారం, ఇబ్బందులు తెలియజేసేందుకు ఆర్ఐఒ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సమస్యలు ఎదురైతే ల్యాండ్ లైన్ 08942-295933, సెల్ నంబరు 94404 29582 సంప్రదించవచ్చని ఆర్ఐఒపి సూచించారు.



పలాసలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

- ఆర్థిక సంఘం నిధుల దారిమళ్లింపు తగదు
- పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్
- కలెక్టరేట్ వద్ద వద్ద సర్పంచ్‌ల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న సర్పంచ్‌లు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే గ్రామాలు శిథిలమైపోతాయని, గ్రామీణ ప్రాంత ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలి పోతుందని పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.రాజేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లోని కార్యాలయం ఎదుట సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్స్ ఆధ్వర్యాన గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,918 గ్రామ పంచాయతీల్లో 3 కోట్ల, 50 లక్షల మంది ప్రజలు జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి ఉన్న నిధులను సైతం బ్యాంకు ఖాతాల నుంచి అపహరించిన చరిత్ర హీనుడు జగన్ అని విమర్శించారు. గ్రామ స్వరాజ్యస్థాపన కోసం గాంధీ మహాత్ముడు కలలు కన్నారని, అటువంటి గ్రామ పంచాయతీ వ్యవస్థను నాశనం చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులకు గ్రామాల్లో విలువ లేకుండా చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో సర్పంచ్‌లు తమ సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ మాట్లాడుతూ ఎన్నాళ్లుగా పోరాటం చేస్తున్న 16 సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల గడచిన నాలుగేళ్లలో అనేక పోరాటాలు చేసినా చలనం లేదన్నారు. 14 ,15 ఆర్థిక సంఘం నిధులు రూ.వేల కోట్లు దారిమళ్లించిందన్నారు. గ్రామ వాలంటీర్లు, గ్రామ సచివాలయ వ్యవస్థల వల్ల గ్రామ పంచాయతీ వ్యవస్థ పతనమైందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీముత్యాలరావు, పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిరు ప్రతాపరెడ్డి, చుక్క ధనుంజయ యాదవ్, పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు అనేపు రామకృష్ణ, సర్పంచుల సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ పిన్నింటి వెంకట భానోజీనాయుడు, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.అప్పలనాయుడు, జనసేన సర్పంచ్ గోవిందరెడ్డి, రైతు శ్రీనివాసరావు, శ్రీకాకుళం నియోజకర్గ సర్పంచ్ సంఘం అధ్యక్షులు కొంక్యాన ఆదినారాయణ, సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు రుప్ప లక్ష్మీరమణమూర్తి పాల్గొన్నారు.

ఒపిఎస్ పునరుద్ధరించే వారికే మద్దతు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చిన వారికి ఉద్యోగుల ఉపాధ్యాయుల ఓట్లు వేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ స్పష్టం చేశారు. నగరంలోని యుటిఎఫ్ భవనంలో జిల్లాశాఖ అధ్యక్షులు లండ బాబూరావు ఆధ్వర్యాన ఓట్ ఫర్ ఓ పి ఎస్, మన ఓటు మన భవిష్యత్ పుస్తకాలను గురువారం ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డిఎలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 11వ పిఆర్‌సి ఎరియార్స్ చెల్లించాలన్నారు. పిఎఫ్, సరెండర్ లీవ్‌లు చెల్లించాలన్నారు. 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు కె.దాలయ్య, కోశాధికారి రవికుమార్, జిల్లా కార్యదర్శిలు అన్నజీరావు, సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరిరవీంద్ర, త్రినాథరావు, కె.వెంకటరావు, చిన్నారావు, విశ్వనాథం పాల్గొన్నారు.



పుస్తకాన్ని విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎన్‌జిఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్



పురుషోత్తం నాయుడు

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చౌదరి పురుషోత్తం నాయుడు ఎన్నికయ్యారు. ప్రస్తుత అధ్యక్షులు బండి శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కావడంతో విజయవాడలో గురువారం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడులను ఎన్నుకొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర సహాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన నాలుగుసార్లు ఉపాధ్యక్షుడిగా, సహాధ్యక్షులుగా పనిచేశారు. సిపిఎం సీనియర్ నాయకులు చౌదరి తేజేశ్వరరావు కుమారుడైన ఆయన ఉద్యోగుల సమస్యలపై దశాబ్ధాల తరబడి అలుపెరుగని పోరాటం చేస్తూ అంచలంచెలుగా ఎదిగారు. జిల్లా అధ్యక్షునిగా, వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సంఘానికి ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షునిగా గతంలో ఆయన పనిచేశారు. ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంపై జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ఇంత వరకు ఉత్తరాంధ్ర నుంచి ప్రధాన కార్యదర్శి పదవికి గతంలో ఎవరూ ఎన్నిక కాలేదు. తొలిసారి ఉత్తరాంధ్ర జిల్లాల్లో శ్రీకాకుళం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తొలి వ్యక్తి అని ఉద్యోగులు కొనియాడారు. ఉద్యోగుల సమస్యలపై ఆయన నిరంతరం పోరాడే వ్యక్తి అని కొనియాడారు.

అభివృద్ధే ధ్యేయం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కనుగులవలసలో రూ.54 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, నాడు-నేడు పాఠశాల భవనాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృత సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. గతంలో మాదిరి ఎరువులు, విత్తనాలు మండల కేంద్రాలకు పరుగులు తీయకుండా గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా సేవలు రైతుల ముంగిటకు ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని అన్నారు. పంటలకు మెరుగైన మద్దతు ధర కల్పించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక నాడు-నేడు కార్యక్రమంతో పాఠశాలల భవనాలు సర్వాంగసుందరంగా రూపుదిద్దుకున్నాయని అన్నారు. విద్యా విధానంలో



ఆర్‌బికెను ప్రారంభిస్తున్న స్పీకర్ సీతారాం

పెను మార్పులు తీసుకువచ్చి విద్యకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపిటిసి పొన్నాడ అనసూయమ్మ, మండల సచివాలయాల కో-ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, అనిల్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి రోణంకి జయప్రకాష్, వ్యవసాయశాఖ ఎడి బగ్గు రజిని, ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు, మండల ఎఒ మెట్ట మోహనరావు, ఎంఇఒలు జి.రాజేంద్రప్రసాద్, టింగరాజు పాల్గొన్నారు.

యోగాతో మానసికోల్లాసం



ప్రారంభిస్తున్న కె.వి.జి.డి.బాలాజీ

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

ధ్యానం మానసిక పరివర్తనకు సాధనమని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకటగోపాల ధన బాలాజీ అన్నారు. కళాశాల ఆవరణలో అందుకే నూతన యోగా హాల్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగా జీవితంలో జీవన ప్రక్రియగా అలవరచుకోవాలన్నారు. విద్యార్థులు నిత్యం యోగా ఆసనాలు, ప్రాణాయామం చేయడంతో శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. క్యాంపస్ డాక్టర్ అరుణ బాలాజీ మాట్లాడుతూ రోజూ ధ్యానం చేయలన్నారు. 20 ఏళ్ల నుంచి క్రమం తప్పకుండా ధ్యానం చేస్తున్నానని తెలిపారు. పరిపాలన అధికారి ముని రామకృష్ణ మాట్లాడుతూ యోగా మానవ జీవితంలో ఒక అంతర్భాగం కావాలని, మానసిక ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, డీన్ మోహనకృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ అసిరినాయుడు, యోగా విభాగపతి ఈశ్వరరావు, అధ్యాపకులు అర్చన, వెబ్ మాస్టర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

బాగా పనిచేసిన వారికి గరిష్ట కూలి

డ్వామా పీడీ జి.వి.చిట్టిరాజు



కూలీలతో మాట్లాడుతున్న చిట్టిరాజు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉపాధి హామీ కూలీలు బాగా పనిచేసి గరిష్ట కూలి పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు సూచించారు. గార మండలం నిజామాబాద్ పంచాయతీలోని కర్రి చెరువు, శ్రీకూర్మం వద్ద జరుగుతున్న ఫార్మ్ పాండ్ పనులను గురువారం పరిశీలించారు. అక్కడ పని చేస్తున్న కూలీలతో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలు పనిప్రదేశాల్లో రెండు పూటలా ఎనిమిది గంటలు పనిచేయాల్సి ఉందని అన్నారు. అయితే కనీసం 6 గంటల సమయం సమయపాలన పాటించి పనులు చేసినట్లయితే గరిష్ట కూలి పొందవచ్చు అన్నారు. చేసిన పనికి కొలతల ప్రకారం కూలి చెల్లింపులు జరుగుతాయన్నారు. సొంత వ్యవసాయ పనులు చూసుకుంటూ ఉపాధి పనులు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. దీనిని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇక్కడ మీరే యజమానులని, ఉద్యోగులందరూ మీకు సహాయకులుగా మాత్రమే ఉంటారని పేర్కొన్నారు. గ్రామాల్లో సుస్థిర వనరులు సృష్టించుకోవాల్సిన బాధ్యత మీదేనని అన్నారు. చెరువులు, పంట కాలువల పనులు చక్కగా చేసినట్లయితే నీటి నిల్వ సామర్థ్యం పెరగడం ద్వారా పంటలకు అవసరమైన నీరు సమృద్ధిగా లభించడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు దిగుమతి అవుతాయన్న అన్నారు. భూగర్భ జలాలు కూడా పెరగడం ద్వారా తాగునీటి ఇబ్బందులు తీరుతాయని తెలియజేశారు. జాబుకార్డు ఉన్న ప్రతి ఒక్క కూలీ వంద రోజులపాటు పనులకు రావాలని పిలుపునిచ్చారు. ఈయన వెంట ఎపిఒ శోభారాణి, ఇసి నారన్నాయుడు ఉన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఆమదాలవలస : పట్టణంలో కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఇటీవల నిర్వహించిన జగనన్న భూ రీ సర్వే వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల ప్రక్రియపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంతో పాటు డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. అనంతరం మౌనం వారి వీధిలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం మండలంలోని జొన్నవలస సమీపంలో ఉన్న సిహెచ్‌సి 30 పడకల ఆస్పత్రిని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఓపి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు చికిత్స పొంది ఉన్న రోగులను పరామర్శించి వైద్య సేవలు అందుతున్న తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎం.రవిసుధాకర్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్నికల డిటి మురళీధర్ నాయక్, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, వైద్యులు ట్రాక్టర్ డి.సురేష్, హరిణి ఉన్నారు.



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

కార్మికుల సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించాలి



దీక్ష చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

నరసన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం వెంటనే పునరిద్ధరించాలని లేకుంటే పోరాటాలు తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. ఆదినారాయణమూర్తి, నరసన్నపేట నియోజకవర్గ కార్యదర్శి తర్ల లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పాత బస్టాండ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం వెంటనే పునరుద్ధరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నిర్మాణ యజమానులు చెల్లించే సంక్షేమ నిధిని కార్మికుల సంక్షేమ పథకాలు కోసమే ఖర్చు చేయాలని, పెండింగ్ క్లైయిమ్‌లు పరిష్కరించాలని కోరుతూ 2వ రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సుమారు లక్షమంది నిర్మాణ కార్మికుల కుటుంబాలకు సంబంధించిన సంక్షేమ చట్టం అమలును గత సెప్టెంబర్ 2020లో మెమో 1214 జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని విమర్శించారు. ఫలితంగా జిల్లాలో సుమారు 8 వేల కార్మికుల క్లైయిమ్‌లు అపరిష్కృతంగా ఉండిపోయాయని అన్నారు. చట్ట విరుద్ధంగా ప్రభుత్వం ఇతర అవసరాలకు సెస్ నిధిని మళ్లించడం దుర్మార్గమైన చర్యన్నారు. ఇప్పటికే వివిధ కారణాలతో నిర్మాణ కార్మికులు చేతి నిండా పని లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లు వెంటనే చెల్లించాలని, నిర్మాణ యజమాని నుంచి వసూలు చేసిన సెస్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించరాదని డిమాండ్ చేశారు. నిరాహార దీక్షలో సిమ్మ ఉమా, పైల రాము, వాన అప్పారావు, బోర సూర్యనారాయణ, కామేశ్వరి, ఎల్. గణమ్మ, ఆర్.తవుడు, రాజారావు, సింహాచలం పాల్గొన్నారు.

పక్కాగా మహాశివరాత్రి ఏర్పాట్లు



సమీక్షిస్తున్న ఆర్‌డిఒ రంగయ్య

ప్రజాశక్తి- జలుమూరు

మండలంలోని శ్రీముఖలింగేశ్వరి శివరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు పక్కాగా ఏరాపటు చేయాలని శ్రీకాకుళం ఆర్‌డిఒ సిహెచ్.రంగయ్య అధికారులను ఆదేశించారు. మార్చి 8 నుంచి 11 వరకు నిర్వహించుచున్న మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాట్లపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రికులు ఆలయ దర్శనం సమయంలో సమస్య లేకుండా చూడాలన్నారు. యాత్రికులు స్నానాలు చేయడానికి సరిపడిన నీటి నిల్వ చేయాలని ఆదేశించారు. లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 108 వాహనాలు సిద్దంగా ఉంచుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. తాగునీరు సరఫరా చేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మండల పరిషత్ అధ్యక్షులు వాన గోపి మాట్లాడుతూ రహదారులకు ఇరువైపుల ఉన్న రెల్లు గడ్డి, తుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీముఖలింగం సర్పంచ్ సతీష్‌కుమార్ మాట్లాడుతూ పంచాయతీ నుంచి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నాలుగు రోజుల పాటు శిబిరాలు నిర్వహించిన అవసరమైన మందులను సిద్ధం చేసినట్లు డాక్టర్ పి.సుజాత వివరించారు. తాగునీరు ఏర్పాట్లు చేయాలన్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్ మాట్లాడుతూ దర్శనానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. విద్యుత్‌శాఖ ఎఇ మాట్లాడుతూ లైటింగ్ అంతా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆర్‌టిసి డిఎం శర్మ మాట్లాడుతూ యాత్రకు సరిపోయిన బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. బస్సులకు ఆటోల ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ దామోదరరావు, ఆలయ ఇఒ ప్రభాకరరావు పాల్గొన్నారు.

టిడిపికి పెరుగుతున్న ఆదరణ

జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

శ్రీకాకుళం అర్బన్ : వైసిపి పాలనను అంతమొందించడానికి టిడిపి సభలకు పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, వారి భవిష్యత్ కోసం ప్రతిఒక్కరూ ఆలోచించుకోవాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ సూచించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు. వైసిపి ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడేందుకు టిడిపి, జనసేన కలిసి పోరాడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని, వ్యక్తిగత ప్రయోజనాల కోసమో, అధికారం కోసమో ఈ పొత్తు కాదని అన్నారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే కలిసి పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో దళితుల ఊచ కోత, భవనాల కూల్చి వేత, ప్రత్యర్థులను వేధించడం, దోచుకోవడం, దాచుకోవడం వైసిపి మార్కు పాలన అని విమర్శించారు.

రేపు జాబ్‌మేళా

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలోని నోడల్ రిసోర్స్ సెంటర్, జెకెసి ఆధ్వర్యాన ఈ నెల 2న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో డెక్కన్ కెమికల్స్, ఐసిఐసిఐ బ్యాంకు, ముత్తూట్ గ్రూప్, అపోలో ఫార్మసీ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్టు, పేటిఎం, అరా మోటార్స్, వినిస్, హీరావత్, అరబిందో ఫుడ్స్, హరీష్ అండ్ బేవరేజెస్, 7 హిల్స్ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు 9949094968 ,8143277610 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సేవలే గుర్తింపునిస్తాయి

అదనపు ఎస్‌పి ప్రేమకాజల్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

పోలీస్‌శాఖలో బాధ్యతగా పనిచేసే ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని అదనపు ఎస్‌పి డాక్టర్ జి.ప్రేమకాజల్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ చేసిన ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ డిఎస్‌పి కె.ఎస్.వాసన్, సబ్ ఇన్‌స్పెక్టర్ కేశవరావులకు గురువారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదని అన్నారు. అలాంటి ఉద్యోగంలో ఇటు ఉద్యోగానికి అటు కుటుంబానికి సమాన ప్రాతిపదికన ప్రాధాన్యత ఇస్తూ 35 ఏళ్లు సర్వీస్ పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. ప్రజలకు నేరుగా పారదర్శకమైన సేవలు అందించడం ఈ ఒక్క పోలీసు ఉద్యోగం ద్వారా జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ నుంచి విశ్రాంతి పొందినా ఎస్‌పి జి.ఆర్.రాధిక ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారని, ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా వచ్చి తెలపాలని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డిఎస్‌పిలు బి.త్రినాథరావు, ఎల్.శేషాద్రినాయడు, ఎ.విజయకుమార్, ఎఒ సిహెచ్.గోపినాథ్, ఆర్ఐలు రమేష్, కె.నర్సింగరావు, పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎయు విసి

ఆత్మహత్యలు చేసుకోవద్దు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్


జిల్లాలోని హిరమండలం మండలం పారాపురానికి చెందిన టి.తేజేశ్వరరావు క్షణికావేశంతో ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇటువంటి నిర్ణయం వల్ల ఎన్నో ఆశలు పెంచుకున్న తల్లదండ్రులు వేదనకు గురవుతారని ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఎంఎస్‌సి హ్యూమన్ జెనెటిక్స్‌లో ప్రథమస్థానం పొందిన టి.తేజేశ్వరరావుకు విశ్వ విద్యాలయం తరపున ప్రశంసాపత్రాన్ని, బంగారు పతకాన్ని గురువారం ఆయన మేనమామ సతీష్‌కు విశాఖలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక తెలివైన విద్యార్థి క్షణికావేశంతో తీసుకున్న తప్పుడు నిర్ణయంతో జీవితాన్నే కోల్పోయారన్నారు. సివిల్స్ పోటీ పరీక్షకు సిద్ధపడుతున్న ఆయన ఇటువంటి నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థి దశలో ఇటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.


శిరీషను కలిసిన పొందరులు

కమ్యూనిటీ భవనం నిర్మిస్తా

ప్రజాశక్తి- పలాస

మండలంలో బ్రాహ్మణతర్ల పొందర కులస్తులకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష హామీ ఇచ్చారు. టిడిపి కార్యాలయంలో గురువారం బ్రాహ్మణతర్ల పొందర కులస్తులు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు కమ్యూనిటీ భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని, గతంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి గౌతు శివాజీ దృష్టికి తీసుకువెళ్లగా కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, ఆ నిధులు వెనక్కు వెళ్ళిపోవడంతో భవన నిర్మాణ పనులు జరగలేదన్నారు. దీనిపై శిరీష స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కమ్యూనిటీ భవనం నిర్మించి పొందర కులస్తులకు కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. శిరీషను కలిసిన వారిలో పొందర భగవాన్, పొందర కృష్ణ, పుణ్యడు, భాస్కరరావు, కొండలరావు, తాతారావు, మున్నా, కామేష్,, దామోదర తదితరులు పాల్గొన్నారు.


ముఖేష్ కుమార్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి

టెక్కలి రూరల్: 2019 సార్వత్రిక ఎన్నికల్లో టెక్కలి టిడిపి అభ్యర్థి రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడుతూ రిగ్గింగ్‌లు చేశారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్‌ను గురువారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కలిసారు. 2024 ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు, పోలింగ్ బూతుల్లో హింసాత్మకంగా ప్రవర్తిస్తారని, వాటి పట్ల ప్రత్యేక దృష్టి సారించి హింసాత్మక ప్రవర్తనపై మొబైల్ టీమ్‌లు, పోలింగ్ కేంద్రాల్లో వీడియో కెమెరాలు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాతంగా జరిపించాలని కోరారు. అలాగే డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.

విద్యార్థులకు హాల్‌టిక్కెట్లు ఇవ్వాలి

ప్రజాశక్తి- పలాస


మాట్లాడుతున్న రవి

ఫీజుతో సంబంధం లేకుండా విద్యార్థులకు పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లు అందించాలని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి డిమాండ్ చేశారు. సిపిఐ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకో వాలని చెబుతున్నా కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు యాజమా న్యాలు ఆ అవకాశం ఇవ్వడం లేదన్నారు. ఇంటర్ బోర్డ్ అధికారులు తక్షణమే ఆయా కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎఐఎస్‌ఎఫ్ ప్రత్యక్ష ఆందోళనకు శ్రీకారం చుడుతుంద న్నారు. విద్యార్థులు ఎవరికైనా హాల్ టికెట్ ఇవ్వకుండా యాజమాన్యాలు ఇబ్బంది పెడితే 949075684, 6302869477 ఎఐఎస్‌ఎఫ్ నాయకుల ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ నాయకులు పవన్, సాయి, నవీన్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో లోటుపాట్లు వద్దు

టెక్కలి: రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు వచ్చే పోలింగ్ సిబ్బందికి విధులు నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల సెక్టార్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహణ దృష్ట్యా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు ఎన్నికల సిబ్బందికి బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. రెండు మండలాల పరిధిలో నేరచరిత్ర గల వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై దృష్టి సారించాలన్నారు. తహశీల్దార్‌లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం



శ్రీకాకుళం అర్బన్ : ధర్నా నిర్వహిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు


పొందూరు : ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఉపాధ్యాయ, ఉద్యోగులకు 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, 12వ పిఆర్‌సిని 2023 జూలై నుంచి అమలు చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని, ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసి ఇతర పనులు అప్పగించి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి వి.నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిటి రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జి.గోవిందరావు, వై.సిహెచ్.త్రినాథరావు, కె.మురళీధరరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో ఎపిటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు పి.రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.మురళీధర్, రాష్ట్ర కౌన్సిలర్లు ఎన్.నీలామోహన్, ఎన్.శ్రీనివాసరావు, మండల ఉపాధ్యఓఉలు కె.ఉషారాణి, రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి, జలుమూరు మండల శాఖ అధ్యక్షులు ఎం.రామారావు, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రమణమూర్తి పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ ఆర్.మధుకు వినతిపత్రం అందజేశారు.

పొందూరు: సమస్యలు పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం పొందూరు, జి.సిగడాం మండల ఎపిటిఎఫ్ కార్యకర్తలు సంయుక్తంగా ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ పిఆర్‌సిలో మధ్యంతర భృతి 30శాతం తక్షణమే చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు విడతలు వారీగా కాకుండా ఏకమొత్తంలో ఒకేసారి చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డిఎలు తక్షణమే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల అన్ని రకాల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలంటూ నినాధాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, జిల్లా కార్యదర్శులు పేడాడ లక్ష్మణరావు, పప్పల తిరుమలరావు, మక్క గంగేశ్వరి, రాష్ట్ర కౌన్సిలర్ కోరుకొండ విజయకుమార్, పొందూరుశాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మొగదాల రమణరావు, పొన్నాడ తేజేశ్వరరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఎపిటిఎఫ్ పాత తాలూకా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించింది. ఇచ్చాపురం పాత తాలూకా కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో కవిటి, ఇచ్చాపురం మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిచోట ధర్నాలు సాగినప్పటికీ మండలంలో ఆంక్షల నడుమ టెంట్ కూడా వేసుకోవడానికి అవకాశం ఇవ్వలేదు. రోడ్డుపై ధర్నా చేయడానికి వీలులేదని పోలీసు శాఖ, ధర్నా శిబిరాలు నిర్వహించే తహశీల్దార్ ఆఫీసు ప్రాంగణం వద్ద ధర్నా నిర్వహించకూడదని రెవెన్యూ శాఖ ఆంక్షలు విధించడంతో ఉపాధ్యాయులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో చెట్టు కిందనే బైఠాయించి ధర్నా శిబిరాన్ని నడిపారు. కార్యక్రమం ఎపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.చాణక్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు కరుణాకర్, సీనియర్ నాయకులు గుంటుకు శ్రీధరరావు, జాడు నాగేశ్వరరావు, రమేష్, రాంబాబు, రింకు కృష్ణారావు, బెందాలం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు..

ఆమదాలవలస: ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్. చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపిటిఎఫ్ ధర్నా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ధర్నాలో ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస మండల, పట్టణాలకు చెందిన ఎపిటిఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ఇన్‌ఛార్జి తహశీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పి.అప్పలనాయుడు, ఆడిట్‌కమిటీ కన్వీనర్ టి. సూర్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ బి.చంద్రశేఖర్, సీనియర్ కార్యకర్తలు హెచ్.వి.సత్యనారాయణ, బివి రమణ పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం : డిటికి వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు


ఆమదాలవలస : ధర్నా చేపడుతున్న ఎపిటిఎఫ్ నాయకులు


టెక్కలి : వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ బాలమురళీ కృష్ణకు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి, జిల్లా ఉపాధ్యక్షులు బోడ్డేపల్లి నేతాజీ, టి.బాబురావు, జి.శ్రీనివాసరావు, హనుమంతు శివానంద, రామారావు, చంద్రశేఖర్, ధనుంజయరెడ్డి, తాతన్నాయుడు, విశ్రాంత ఉపాధ్యాయులు కుప్పిలి కామేశ్వరరావు, హనుమంతు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా చిట్టిబాబు

ప్రజాశక్తి- ఆమదాలవలస


చిట్టిబాబు

వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా డాక్టర్ జి.చిట్టిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పరిశోధనా కేంద్రంలో ఇన్‌ఛార్జి ప్రధాన శాస్త్రవేత్తగా ఇంతవరకు రాగోలు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.వి.సత్యనారాయణ వ్యవహరించారు. చిట్టిబాబు గతంలో పట్టణంలో ఏరువాక కేంద్రం, కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తగా పనిచేసి జిల్లా రైతులకు విశేష సేవలందించారు. అనంతరం జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఏరువాక కేంద్రం పాడేరుకు బదిలీ అయ్యారు. ఆచార్య ఎన్‌జి రంగ విశ్వవిద్యాలయం చిట్టిబాబును పరిశోధనా స్థానానికి అధిపతిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైతులకు విస్తృత సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న తులసీదాస్‌రెడ్డి

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక స్వర్ణభారతి విద్యా సంస్థల్లో చాట్ల వెంకట రామలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెమ్స్ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. గురువారం వైద్య శిబిరంలో ఔట్ పేషంట్స్ సుమారు 500 మందికిపైగా రోగులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థులు రక్తదాన చేశారు. వీరందరికీ ధ్రువపత్రాలు అందించారు. శిబిరంలో డాక్టర్ దయాకర్, డాక్టర్ గిరిధర్, డాక్టర్ కీర్తి, వైద్య బృందం పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నారావు, ఏరియా మేనేజర్ తిరుపతిరావు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- పలాస

మండలం బ్రాహ్మణతర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు పలాస విద్యుత్ శాఖ ఇఇ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. దీంతో బ్రాహ్మణ తర్లా, లక్ష్మీపురం, గరుడఖండి, అనంతగిరి, వెంకటాపురం, టెక్కలిపట్నం, కేశుపురం, బంటు కొత్తూరు, కేదారిపురం, పెదంచల, చినంచల, రాజగోపాలపురం, ఈదురాపల్లి, వీరభద్రాపురం, అమలకుడియా, పూర్ణభద్ర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఆమదాలవలస: నేడు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్తారు బయ్యన్నాయుడు ప్రకటనలో తెలిపారు. 34/11 కె.వి ఆమదాలవలస సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి టౌన్-1 ఫీడర్ పరిధిలో శ్రీకాకుళం నుంచి ఆమదాలవలసకు వెళ్లే రోడ్డు వెడల్పు కారణంగా స్తంభాలు వేయడంతో వాటికి తీగలను అమర్చేందుకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నందగిరి పేట, సనపలవానిపేట, నాదానపురం, తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు గ్రహించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.


కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, నాయకులు

మెడికల్ లేబొరేటరీ ప్రారంభం

ప్రజాశక్తి- కవిటి

ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యసేవలు అందించాలని సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ రాంజీ, డాక్టర్ బి.అనురాధ, ప్రముఖ వ్యాపారవేత్త పాండవ రామారావు సూచించారు. కవిటిలో చింతామణి మెడికల్ లేబొరేటరీని గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో భయాందోళనలతో లేబ్ వద్దకు వచ్చే రోగులకు పూర్తిస్థాయి నమ్మకమైన సేవలు అందించాలన్నారు. నమ్మకం, నాణ్యత ఉంటే ఆదరణ తప్పకుండా లభిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు లోళ్ల రాజేష్, డాక్టర్ సతీష్, మాజీ సర్పంచ్‌లు ఆరింగి మధు, పాండవ చంద్రశేఖర్, బర్ల నాగభూషణం పాల్గొన్నారు.

'మిమ్స్' ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ సిఐటియు శ్రీకాకుళం జిల్లా శాఖ ఆధ్వర్యాన కార్మికశాఖ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం డెప్యూటీ లేబరు కమిషనర్ ప్రసాదరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు పాల్గొని మాట్లాడారు. 2003లో మిమ్స్ ఆస్పత్రి స్థాపించినప్పటి నుంచి కార్మికులు పనిచేస్తున్నారని, 2011లో మిమ్స్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధంగా ఏర్పడిందని అన్నారు. గతంలో రెండేళ్ల కొకసారి యాజమాన్యం వేతన ఒప్పందం, ప్రతి ఆరు నెలలకు కరువు భత్యం చెల్లించే వారని, కానీ, ప్రస్తుతం కార్మికుల సమస్యలను పరిష్కరించడం లో యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా వేధింపులకు, కక్షసాధింపులకు, బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయుకులు ఆర్.ప్రకాష్, వై.గోపాల్ పాల్గొన్నారు.

హేక్‌తాన్‌తో హోరెత్తిన 'ఐతమ్'

ప్రజాశక్తి- టెక్కలి రూరల్



విజేత జట్టుకు నమూనా చెక్కును అందజేస్తున్న ప్రతినిధులు

ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 26 నుంచి 29 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి గోకార్టింగ్ ఛాంపియన్ షిప్, హేక్‌తాన్ ఆవిష్కార్ అట్టహాసంగా గురువారంతో ముగిశాయి. భారత ఉత్తర, దక్షిణ రాష్ట్రాలకు చెందిన ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల నుంచి 35 బృందాలు, హేక్‌తాన్ 14 బృందాలు గోకార్టింగ్‌కు హాజరయ్యాయి. హెక్‌తాన్‌లో భాగంగా 'ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ఆఫ్ కనస్ట్రక్షన్ అండ్ డిమోలషన్' అనే అంశంపై అనిట్స్ ఇంజినీరింగ్ కళాశాల రూ.లక్ష మొదటి బహుమతికి ఎంపికైంది. రూర్కెలా కోయర్ యూనివర్శిటీ విద్యార్థులు 'వ్యర్థాలను తిరిగి వినియోగించడంపై' చూపిన పరిష్కారానికి ద్వితీయ బహుమతి రూ.75 వేలు సాధించారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపిన గీతమ్ యూనివర్శిటీ రూ.50వేలు సాధించి తృతీయ బహుతికి ఎంపికైంది. ఓవరాల్ విన్నర్స్, ఓవరాల్ రన్నర్స్ చాంపియన్ షిప్ ఎనిగ్మా (రఘు) ఇంజినీరింగ్ కాలేజీ బృందాలు కైవసం చేసుకోగా ఐతమ్‌తో పాటు మిగిలిన బృందాలకు వివిధ అంశాల్లో 14 ఉత్తమ బహుమతులు లభించాయి. మొత్తంగా రూ.4లక్షల విలువైన నగదు బహుమతిని గోకార్టింగ్ విద్యార్థులకు అందించారు. వీరిని శిఖర్ గోయల్, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావుకు టాటా టెక్నాలజీ చీఫ్ ఇంజినీర్ రవీంద్ర షా అభినందించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, కన్వీనర్లు డాక్టర్ డి.శ్రీరాములు, డాక్టర్ డి.ఆజాద్, డాక్టర్ జి.సతీష్ కుమార్, డీన్లు, అసోసియేట్ డీన్లు, హెచ్ ఒడిలు, గోకార్టింగ్, హేక్‌తాన్ నిర్వాహక సహాయ కన్వీనర్లు జె.సురేష్, డి.రఘువీర్, రెడ్డి, హరిచందన పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి

బహిరంగ వేలం రద్దు

వాడివేడిగా సాగిన కౌన్సెల్ సమావేశం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మున్సిపాలిటీ వేలం పాటలో ఆదాయం తగ్గడంతో మరోసారి బహిరంగ వేలం పాట నిర్వహించాలని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు లాభాల స్వర్ణమణి, భారతీ దివ్య తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. గురువారం చైర్‌పర్సన్ పిలకా రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. గతం కంటే తక్కువ ఆదాయం రావడంతో వేలం పాటపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ డీసెంట్ ఇచ్చారు. చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ వేలం పాటలు రద్దు చేస్తూ మరోసారి నిర్వహించేందుకు కౌన్సెల్ తీర్మానించిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో పలువార్డుల్లో కుళాయిల ద్వారా తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని టిడిపి, వైసిపి కౌన్సిలర్లు అధికారులను కోరారు. ఎజెండాలో పొందిపర్చిన 16అంశాలపై చర్చ జరగ్గా అందులో 14 అంశాలు స్వల్ప మార్పులతో ఆమోదం చేశారు. చలివేంద్రాలు నిర్వహించేందుకు రూ.70వేలు కేటాయించి కౌన్సిల్ ఆమోదం కోరగా డబ్బు వృదా చేయకుండా చలివేంద్రం నిర్వహణ సక్రమంగా చేయాలని కోరారు. అనంతరం జీర్ అవర్‌లో పలు అంశాలపై కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు. గత 20 రోజులుగా శివారు వార్డుల్లో కుళాయిలు ద్వారా తాగునీరు రావడం లేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ట్యాంకర్ల ద్వారా ప్రతిరోజు తాగునీరు అందించాలని, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో వార్డు ప్రజలకు వాటర్ ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కౌన్సిలర్ పి. మధు మూర్తి కోరారు. కార్యక్రమంలో మేనేజర్ హరి మోహన్ పాల్గొన్నారు.

సైన్స్ ప్రాజెక్టుకు ప్రథమ స్థానం

పలాస : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా టెక్కలి ఐతమ్ కళాశాలలో ఎటిఎల్ఎస్ ఇన్విటేషన్ ఛాలంజ్ సెనన్స్-2 విభాగంలో జరిగిన పోటీల్లో పలాస ఎటిఎల్ సైన్స్ ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పొటీల్లో జిల్లాకు చెందిన 23 టింకరింగ్యాబ్స్ పాల్గొనగా పలాస ఎటిఎల్ బి.గాయత్రి, జస్వంత్ పాత్రో, కె.గౌతమ్. గైడ్ టీచర్ షణ్ముఖరావులు తయారు చేసిన ఉమన్ సేఫ్టీ స్మార్ట్వర్ స్రిక్ట్ అనే ప్రోజెక్టుకు ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా మహిళలపై జరిగే హత్యలు, అత్యాచారాలు కిడ్నాప్ నుంచి స్వయంగా మహిళలే ధైర్యంగా ఎదుర్కొనవచ్చని, ఈ ప్రాజెక్టులోని జిఎస్‌ఎం సిస్టమ్ ఆపదలో ఉన్నామని కుటుంబ సభ్యులకు ఎస్ఎంఎస్ పంపించడమే కాకుండా లొకేషన్ కూడా షేర్ చేయడంతో పోలీసులు వెతికిపట్టుకోవడానికి దోహదపడుతుందని నిరూపించారు. ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి రావడంతో ప్రధానోపాధ్యాయులు డి.దాశరధి, ఉపాధ్యాయులు విద్యార్థులకు, గైడ్ టీచర్‌కు అభినందనలు తెలియజేశారు.

కళాశాలకు ల్యాప్‌ట్యాప్‌ల వితరణ

పోలాకి : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గరిమెళ్ల సత్యనారాయణ మేనల్లుడు, విశ్రాంత ఉద్యోగి డాక్టర్ ఇ.వి.రఘునాథరావు సమకూర్చిన రెండు ల్యాప్‌టాప్‌లను గురువారం గరిమెళ్ల ట్రస్ట్ కార్యదర్శి బాడాన రాజు చేతులమీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రియాగ్రహారం ప్రిన్సిపాల్ జి.నాగేంద్ర శర్మకు అందించారు. ఈ సందర్భంగా బాడాన రాజు మాట్లాడుతూ గరిమెళ్ల సత్యనారాయణ పేరిట గల ప్రియాగ్రహారం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిలో గరిమెళ్ళ వారసులు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. కళాశాల అవసరాల కోసం ల్యాప్‌టాప్‌లు అందించారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతా శాతం సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల పురోభివృద్ధిలో సహకరిస్తున్న గరిమెళ్ల వారసులు, గరిమెళ్ల ట్రస్ట్ సేవలు హర్షణీయమన్నారు. మాజీ సర్పంచ్ లావేటి కృష్ణారావు, ట్రస్ట్ కార్యదర్శి బాడాన రాజు, కోశాధికారి డి.కోటేశ్వరరావు, కిరణ్‌కుమార్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి- లావేరు


సూర్యారావు (ఫైల్)

మండలం తాళ్లవలస కూడలి వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడిఅక్కడే దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు తాళ్లవలస గ్రామానికి చెందిన అదపాక సూర్యారావు(50) రోజువారి వ్యవసాయకూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగానే గురువారం వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం 6 గంటల సమయంలో తన ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా అత్యంత వేగంగా విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వైపు వెళ్తున్న లారీ సూర్యారావును ఢీకొనడంతో శరీం భాగాలు తునాతునకలైంది. విషయం తెలుసుకున్న మృతుని భార్య అచ్చియ్యమ్మ, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతునికి భార్యతో పాటు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. లావేరు ఎస్ఐ సిహెచ్ స్వామినాయుడు తన సిబ్బందితో వచ్చి వ్యక్తిని ఢీకొన్న లారీ ఆగకుండా వెళ్లిపోవడంతో అదపాక కూడలి వద్ద లారీని పోలీసులు పట్టుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.


నియామకపు పత్రాన్ని స్వీకరిస్తున్న రాజ్‌పాల్ పూనియా

ఐఎసి అధ్యక్షునిగా రాజ్‌పాల్ పూనియా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఇండియన్ ఆర్మీ కాలింగ్ సంస్థ అధ్యక్షునిగా విశ్రాంత మేజర్ జనరల్, యుద్ధ సేవ పతకం గ్రహీత రాజ్ పాల్ పూనియాను నియమించారు. సంస్థ డైరెక్టర్ బి.వి.రమణ ఆయనకు అధికారిక గురువారం ఉత్తర్వులు అందజేశారు. నగరానికి వచ్చిన ఆయన మూడు రోజులుగా ఐఎసి ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను నిశితంగా పరిశీలించారు. ఆయన సూచనలు ఎల్లప్పుడూ సంస్థ అభివృద్ధికి తోడ్పడతాయని భావించిన డైరెక్టరు ఆయనను అధ్యక్షునిగా నియమించారు. ఈ సందర్భంగా రాజ్ పాల్ పూనియా మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని తెలుగు యువతను ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ రంగాల్లో ఆఫీసర్ క్యాడర్ ఉద్యోగాల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

బియ్యం షాపుల తనిఖీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

పట్టణంలోని బియ్యం విక్రయ షాపులను విశాఖపట్నం కంట్రోలర్ జాయింట్, డిప్యూటీ అధికారులు రవికుమార్, మధుసూదన్‌రెడ్డిలు గురువారం తనిఖీ చేపట్టారు. 104 షాపుల్లో తనిఖీ చేపట్టి 35 కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ తూనిక పరికరం జీరో చూసుకోవాలన్నారు. బియ్యం కొనేటప్పుడు కొనుగోలుదారుల సమక్షంలో తూనిక వేయుంచుకొని తీసుకోవాలన్నారు. ఎంఆర్‌పి కన్న ఎక్కువ అమ్మితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని షాపుల యజమానులకు హెచ్చరించారు.

భాస్కరరావుకు సన్మానం

టెక్కలి: మండలంలోని రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో హిందీ పండింట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వడగ భాస్కరరావుకు సత్కార సమావేశం గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు సేవలను పలువురు కొనియాడారు అనంతరం పాఠశాల సిబ్బందితో పాటు సర్పంచ్, గ్రామస్తులు, విద్యార్థులు భాస్కరరావు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.భారతి, ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, దాసుపురం చిన్నారావు, సర్పంచ్ సర్లాన బాలకృష్ణ, ఉపాధ్యాయులు తాళ్లభద్ర ధర్మారావు, మార్పు నారాయణమూర్తి, ప్రకాశరావు, వనజాక్షి, మోహిణీ, గణపతిరావు పాల్గొన్నారు.


భాస్కరరావు దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది


దీక్షలో పాల్గొన్న రత్తకన్న గ్రామస్తులు

మా జీవితాలతో ఆడుకోవద్దు

ప్రజాశక్తి- కవిటి

ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ జీవితాలతో ఆడుకోవద్దని, తమకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసి తమ బిడ్డలకు భవిష్యత్ చూపించాలని రత్తకన్న గ్రామస్తులు శంకర్ సాహు, ప్రేమ్ సాహు కోరారు. తమజాతి గుర్తింపు, తమ భవిష్యత్తు భరోసా కోసం బెంతు ఒరియాలు కవిటిలో చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 64వ రోజుకు చేరుకున్నాయి. గురువారం దీక్షలో పాల్గొన్న రత్తకన్న గ్రామస్తులు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లో పెట్టిన దీపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు కూడా దూరమవుతుందన్నారు. గుర్తింపు, తమ బిడ్డల భవిష్యత్‌కు భరోసా దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సాయి బిసాయి, లబ్బో బిసాయి తదితరులు పాల్గొనగా జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టి.దుర్యోధన రెడ్డి, సామాజిక కార్యకర్త పూడి కిరణ్‌కుమార్, సంఘీభావం తెలిపారు.


రక్తదానం చేస్తున్న విద్యార్థులు

రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- నరసన్నపేట

స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, మోక్ష బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గా ప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ సమాజానికి యువత సేవ చేయాలనే తలంపు రావడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడగలిగే అవకాశం ఉంటుందన్నారు. శిబిరానికి హాజరైన విశ్రాంత రెవెన్యూ అధికారి లింగరాజు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ సంఖ్యలో తలసేమియా బాధితులున్నారని, వేసవిలో చాలినంత రక్తం లభించక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శిబిరంలో కళాశాల అధ్యాపకులతో పాటు సుమారు 30 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరంలో అర్ఎస్ఎస్ ప్రతినిధి చింతు పాపారావు, ఎన్ఎస్ఎస్ పిఒ రాములు, అధ్యాపకులు ముకళ్ల శ్రీనివాసరావు, కోత సింహాచలం, మోక్ష బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధి శ్యాంసుందర్ పాల్గొన్నారు.


టిడిపిలో చేరిన వారితో అచ్చెన్నాయుడు

టిడిపిలో పలువురు చేరిక

కోటబొమ్మాళి: టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో గురువారం టెక్కలి మండలం మేఘవరం పంచాయతీకి చెందిన వైసిపి నాయకులు, వార్డు మెంబర్లు టిడిపిలో చేరారు. వీరికి టిడిపి కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికిలో మేఘవరం పంచాయతీ మాజీ సర్పంచ్ అల్లు మాధవరావు, 5వ వార్డు మెంబరు అల్లు వెంకటరావు, మాజీ వార్డు మెంబరు గుంజల గోపీనాథ్, మాజీ ఉపసర్పంచ్ గుంట తవిటయ్య, జెన్ని చంద్రరావు, గూన రాఘవరావు, గురుగుబెల్లి సూర్యనారాయణ, జెన్ని శ్రీరామ్, చింతాడ శ్రీనివాసరావు, లంబ భీమారావు, జెన్ని భీమారావు, బమ్మిడి ఫల్గుణరావులతో పాటు 70 కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో టెక్కలి మండల పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి, టిడిపి నాయకుడు నంబాళ రాజశేఖర్ పాల్గొన్నారు.


మిషన్‌ను ప్రారంభిస్తున్న భీమసేన్

ఎఫ్‌పిఒల ద్వారా ఆర్థిక పరిపుష్టి

ప్రజాశక్తి- కవిటి

ఎఫ్‌పిఒల ద్వారా సభ్యులకు ఆర్థిక పరిపుష్టి లభిస్తుందని ఎపిజివిబి మేనేజర్ కుమారస్వామి, మత్స్యకార ఎఫ్‌పిఒ అధ్యక్షుడు కాయ భీమసేన్ అన్నారు. ఎఫ్‌పిఒ ఆధ్వర్యంలో ఎపిజివిబి సహకారంతో మత్స్యకారులకు సబ్సిడీపై డ్రై ఫిష్ మిషన్లను గురువారం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ లక్ష విలువ చేసే 5 యూనిట్లను 35 శాతం సబ్సిడీతో ఎఫ్‌పిఒ సభ్యులకు అందించినట్లు తెలిపారు. ఎఫ్‌పిఒ సభ్యులు, మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి పొందాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాయ దమయంతి, కొబ్బరి ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు బల్లెడ జయప్రకాష్, గ్రామ పెద్దలు, ఎఫ్‌పిఒ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

16న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి- పొందూరు


జడ్జి జ్యోత్స్న

పొందూరు జ్యుడిషయల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఈనెల 9న జరగాల్సిన జాతీయలోక్ అధాలత్‌ను ఈనెల 16కు వాయిదా వేసినట్లు మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమయంతో పాటు, ధనం కూడా ఆధా అవుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను కక్షిదారులు వినియోగించు కోవాలని సూచించారు.

కొత్తూరు: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో మార్చి 9న నిర్వహించనున్న లోక్ అదాలత్ మార్చి 16కు వాయిదా వేసినట్లు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు, జూనియర్ సివిల్ జడ్జి ఎస్. మణి ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయాన్ని కక్షిదారులు గమనించాలని సూచించారు.

పలాస: మార్చి 16న నిర్వహించనున్న జాతీయ లోక్ అధాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ పడే విధంగా చూడాలని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి బిఎంఆర్ ప్రసన్నలత పోలీసులకు, న్యాయవాదులకు సూచించారు. పలాస కోర్టులో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పోలీసులు, ఎస్ఐబి అధికారులు, కోర్టు సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


మొక్కలు నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడతాయని, అందుకే 'వృక్షో రక్షతి రక్షిత్త' అంటారని మన సంస్కృతీ ప్రకృతితో మమేకమైనదని రెడ్‌క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహనరావు, లయన్స్‌క్లబ్ హర్షవల్లి అధ్యక్షులు కరణం శోభారాణి అన్నారు. నగరంలోని హడ్కో కాలనీలో ఉన్న పార్కులో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని పచ్చగా, ఆహ్లాదకర, ఆరోగ్యకర వాతావరణంగా మార్చే శక్తి చెట్లకు ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు, ఉష్ణోగ్రతలను తగ్గించడానికి వీలవుతుందన్నారు. వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతిని వేసవి తాపం పెరుగుతోందన్నారు. అందువల్ల ప్రకృతిని రక్షించుకునేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు హారికాప్రసాద్, ఉపాధ్యక్షులు వావిలాపల్లి జగన్నాథ నాయుడు, అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ కె.రాజశేఖర్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ కె.దాలినాయుడు, లయన్స్‌క్లబ్ జోనల్ చైర్మన్ చింతాడ కృష్ణమోహన్, గ్రంథాలయ అధికారి ఉగ్రసేన్, స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు పాల్గొన్నారు.

పైలట్ ప్రాజెక్టుల పరిశీలన

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు సరియైన కెరీర్ ఎంచుకోవడానికి పైలట్ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు షణ్ముఖరావు అన్నారు. కెరీర్ విజిట్స్‌లో భాగంగా మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సచివాలయాలను గైడ్ టీచర్ షణ్ముఖతో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం యూనిసెఫ్ సౌజన్యంతో జిల్లాలో కోటబొమ్మాళి, పోలాకి, లావేరు మండలాల్లో ఈ విద్యా సంవత్సరంలో 9వ తరగతికి కెరీర్ గైడెన్స్‌పై వివిధ మనోమాపన పరీక్షలు నిర్వహిస్తుందని అన్నారు. వారికి సరియైన కెరీర్‌ను ఎంచుకోవడానికి పైలట్ ప్రాజెక్టును ప్రారంభించిందన్నారు. ప్రాథమిక వైద్యశాల మెడికల్ ఆఫీసర్ ఎన్.వరుణ్, హెల్త్ ఎడ్యుకేటర్ చిన్నతల్లి, గుణసుందరి, సిబ్బందిలను వారివారి కెరీర్స్ గురించి పిల్లలకు వివరించారు. అలాగే రామకృష్ణాపురం సచివాలయం సిబ్బంది మోహనరావు, హాసిని, జయలక్ష్మి వారి కెరీర్స్ గురించి వివరించారు.


వైద్య సిబ్బందితో విద్యార్థులు

టిడిపి విజయం తథ్యం

ప్రజాశక్తి- కవిటి

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, జనసేన కూటమి అధికారం చేపట్టడం ఖాయమని, ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే అశోక్ భార్య నీలోత్పల జోస్యం చెప్పారు. మండలం కొమ్ముపుట్టుగలో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భూలోక మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటిని కలియతిరిగి టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు పథకాలు వివరించారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాబోయే ఎన్నికల్లో బెందాలం అశోక్, రామ్మోహన్ నాయుడులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మణి, బెందాళం విజయ్, పుల్లట సంతోష్, కడియాల వెంకటరావు, దొండపాటి నారాయణ, తట్ట హేమదాసు, బండారు మిన్నారావు పాల్గొన్నారు.


కొమ్ముపుట్టుగలో ప్రచారం చేస్తున్న నీలోత్పల

ఓటు హక్కు వజ్రాయుధం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధమని తహశీల్దార్ మామిడి సురేష్ అన్నారు. గురువారం వజ్రపుకొత్తూరులో ఓటర్లను చైతన్యం, భాగస్వామ్యం చేయడంలో భాగంగా స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఓటర్లుతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. 18లేళ్లు నిండిన ప్రతి వారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటి వాయిలపల్లి గిరిరాజ్, ఆర్ఐ పవిత్ర, హెచ్ఎం తారకేశ్వర పండా, సర్వేయర్ కె.తిరుపతిరావు, పీడీ పైల గజేంద్ర, విఆర్ఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు పరిశీలన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

రానున్న ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.సుదర్శన్ దోర పరిశీలించారు. గురువారం మండలం, మున్సిపాలిటీ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం అర్‌డిఒ భరత్‌కుమార్ మోడల్ కోడ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. నాలుగు మండలాల ఎంపిడిఒలు, కమిషనర్‌తో సమావేశమై ఎన్నికల కోడ్‌లో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- కొత్తూరు

మండలం వసపలో కొండివీధి శివారులో వెదురు డొంక వద్ద చెత్తను కాల్చడానికి గేదెల గోపాల్ పెట్టిన మంట చెలరేగి వీధిలోకి నిప్పులు ఎగిరి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేసింది. వాలంటీర్ కోయిలాపు తిరుపతి ద్వారా విషయం తెలుసుకున్న వసప విఆర్ఒ గిరీష్ పట్నాయక్ అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా కొత్తూరు అగ్నిమాపక సిబ్బంది పాతపట్నం మండలంలో అగ్ని ప్రమాదం జరిగిందని, సిబ్బంది అక్కడికి వెళ్లారని తెలియజేయగా, వెంటనే పాలకొండ అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. దీనితో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

3న ఉచిత వైద్య శిబిరం

శ్రీకాకుళం : ఈ నెల 3న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు. ఈ మేరకు పొట్టిశ్రీరాములు జంక్షన్ వద్ద మెడిసిన్ బ్యాంకు ప్రాంగణంలో గురువారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు, చర్మ వ్యాధుల నిపుణులు, మధుమేహ వ్యాధి నిపుణులు పరీక్షిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని నగరంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సభ్యులు పెంకి చైతన్యకుమార్, అనంతపల్లి నర్సింగరావు, బి.సతీష్, గుణాకరరావు, పెదకోట కళ్యాణ్ పాల్గొన్నారు.

'జెండా' సభ దద్దరిల్లింది

నరసన్నపేట: తాడేపల్లిగూడెంలో టిడిపి, జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర పున:నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారని, వైసిపి వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టామని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూప్రింట్ టిడిపి దగ్గర ఉందన్నారు.

అంపోలు హైస్కూల్ తనిఖీ

గార : మండలంలోని అంపోలులో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఎల్ఐపి రాష్ట్ర పరిశీలకులు ఎస్.ఉపేంద్రరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 8వ తరగతి విద్యార్థులకు అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. అభ్యసన మెరుగు కోసం పలు సూచనలు చేయాలన్నారు. పాఠశాల హెచ్ఎం జ్యోతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి


వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌ల సంఘం నాయకులు

సర్పంచ్‌ల న్యాయబద్ధమైన 16 డిమాండ్లను తక్షణమే పరిష్కరించే విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వ పై ఒత్తిడి తేవాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, వి.లక్ష్మీముల్యాలరావు, అనకాపల్లి జిల్లా పంచాయతీల సంఘం అధ్యక్షులు చింతకాయల సూజత ముత్యాలు కోరారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడును గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా మా గ్రామాల్లో అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదని అన్నారు. రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి కుళాయిలు, వీధి దీపాలు ప్రజలకు సమకూర్చలేక సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆదాయ వనరులు ద్వారా వచ్చే సొంత నిధులు, కేంద్ర కేంద్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి కోసం పంపిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వేల కోట్ల రూపాయిలను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించిందని వివరించారు. వాలంటీర్లు, గ్రామ సచివాలయాలను, గృహసారథులను, సచివాలయ కన్వీనర్లను ప్రవేశపెట్టి సర్పంచ్‌ల హక్కులు, అధికారాలు, విధులు, భాధ్యతలను హైజాక్ చేసి పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాజ్య సాధన కోసం రాష్ట్రంలోని 12,918 సర్పంచ్‌లు ఆందోళన చేసినా ఫలితం లేకుండాపోయిందని అన్నారు.

ధర్మాన వ్యాఖ్యలు అర్థరహితం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నియోజకవర్గ అభివృద్ధి అంతా తానే చేశానని, ఇతరుల ప్రమేయం లేదని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవిలు విమర్శించారు. అరసవల్లిలో గురువారం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు వ్యాపార వేత్తని చెప్పిన ధర్మాన... గడచిన దశాబ్దకాలంలో రియల్ ఎస్టేట్, అంతకు ముందు గ్రానైట్, అంతకంటే ముందు సారా వ్యాపారం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. పట్టణ, నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు ప్రతినిధిగా ఉంటూ 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఏమీ చేయలేదని చెప్పడం సరికాదన్నారు. ఐదేళ్లు అధికారమిస్తే రాష్ట్రాన్ని దివాలా తీయించి స్కీమ్‌లు, స్కామ్‌లతో రూ. వేల కోట్లు వెనకేసుకున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇరవై ఏళ్ల వెనక్కి తీసికెళ్లారన్నారు. చంద్రబాబును నమ్మి రాజధాని కోసం భూములిచ్చారని, సిఎం జగన్ చూసి పారిశ్రామిక వేత్తలు భయంతో ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని అన్నారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సైతం ముందుకు రావడం లేదన్నారు. శ్రీకాకుళం- ఆముదాలవలస రోడ్డు నిర్మాణం అర్ధాంతరంగా ఎందుకు నిలిచిపోయిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న 'గుండ' దంపతులు

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మహిళా సంఘాలు, సమాఖ్యల పనితీరులో ముఖ్యమైన రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని వైఎస్ఆర్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. గురువారం మండల మహిళా సమాఖ్యలో క్లస్టర్ కో-ఆర్డినేటర్లతో పాటు విఒఎలకు పుస్తక నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి సంఘం సభ్యులు పొదుపు తీసుకున్న అప్పులు చెల్లిస్తున్న వడ్డీలతో పాటు సభ్యులకు ఇచ్చిన అప్పులు వసూలైన వడ్డీలు అన్నింటినీ సక్రమంగా పుస్తకాల్లో నమోదు చేసి లెక్కలను సభ్యులందరికీ అర్థమయ్యేటట్లు వివరించాలని సూచించారు. గ్రామ సంఘాల్లో సమావేశాల నిర్వహణ తీర్మానం పుస్తకంలో చర్చించిన అంశాలు తీసుకున్న నిర్ణయాలు పాలకవర్గ సభ్యులు ఆమోదించినట్లు సంతకాలు వివరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మితో పాటు క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎపిఎం కూర్మారావు

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

పొందూరు: రానున్న సార్వత్రిక ఎన్నికలను గ్రామాల్లో స్వేచ్ఛపూరిత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆమదాలవలస సిఐ దివాకర్ యాదవ్ పేర్కొన్నారు. మండలంలో పలు సమస్యాత్మక గ్రామాలను గురువారం ఆయన సందర్శించారు. లోలుగు, దల్లిపేట, గోకర్ణపల్లి గ్రామాల్లో ప్రజలతో కలిసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎవరైనా వివాదాల జోలికి పోతే బైండోవర్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా విడిచిపెట్టేదిలేదని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో వివాదాస్పదమైన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఐ రవికుమార్‌కు ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించారు. ఈయనతో పాటు ఎఎస్ఐ రామచంద్రరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సిఐ దివాకర్ యాదవ్

రామకృష్ణారెడ్డి మృతికి సంతాపం

పలాస: హైదరాబాద్‌కు చెందిన నవ్య ప్రింటర్స్ అధినేత, పిఒడబ్ల్యు జాతీయ అధ్యక్షులు సంధ్య భర్త రామకృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు సంతానం తెలిపారు. గురువారం సూదికొండ పార్టీ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాకు చెందిన జయక్క పుస్తకం ముద్రణలో ఆయన కృషి ఎంతో ఉందన్నారు. విప్లవ సాహిత్య ముద్రిస్తున్నారని ప్రింటింగ్ ప్రెస్‌పై ప్రభుత్వాలు దాడులు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జుత్తు వీరాస్వామి, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ ఎం.వినోద్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మామిడి భీమారావు, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు బతకల ఈశ్వరమ్మ, జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

సింగిల్ మేజర్ సబ్జెక్టులపై సెమినార్

శ్రీకాకుళం అర్బన్ : కళాశాల విద్యాశాఖ ఆదేశాలు మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న బోటనీ, మైక్రో బయాలజీ అధ్యాపకులకు ఐదు రోజులపాటు టిఒటి ప్రోగ్రాంను నిర్వహించినట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎం.వి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ విద్యా విధానంలో భాగంగా నూతనంగా ప్రవేశపెట్టిన సింగిల్ మేజర్ సబ్జెక్టులకు సంబంధించి టిఒటి కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా ఎస్.రుద్రమరాణి, యు.ఫణికుమారి వ్యవహరించారని ఎన్ఆర్‌సి కో-ఆర్డినేటర్ బర్రి మోహనరావు తెలిపారు. ప్రారంభోత్సవానికి కళాశాల ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.హరిత హాజరవుతారని తెలిపారు.